హదీసు 13 الحديث

# ఈమాన్, ఇస్లాం పరంగా
# సోదరభావం

عَنْ أَبِي حَمْزَةَ أَنَسِ بْنِ مَالِكٍ (رضي الله عنه) خَادِمِ رَسُولِ اللَّهِ (صلى الله عليه وسلم) عَنْ النَّبِيِّ (صلى الله عليه وسلم) قَالَ: "لَا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى يُحِبَّ لِأَخِيهِ مَا يُحِبُّ لِنَفْسِهِ".

رَوَاهُ الْبُخَارِيُّ [رقم:١٣]، وَمُسْلِمٌ [رقم:٤٥]

## పదాల విశ్లేషణ

**لَا يُؤْمِنُ** **'లా యుఅ్మిను'** :
విశ్వాసించుటలేదు, అనగా పరిపూర్ణంగా విశ్వాసించట్లేదు.

**حَتَّى** **'హత్తా'** :
అనే పదం యొక్క అర్థం : తుదికి, చివరికి. ఆఖరికి.

**مَا يُحِبُّ لِنَفْسِهِ**
**'మా యుహిబ్బు లి నఫ్సిహి'** :
( దేనినైతే తన కోసం ఇష్టపడుతున్నాడో). ప్రాపంచిక మరియు పరలోకపు విషయాల్లో మెచ్చుకోదగినది.

**لِأَخِيهِ** **'లి అఖీహి'** :
తన సోదరుడి కోసం, అంటే ధార్మిక సోదరుడు.

## అనువాదం

హజ్రత్ అబూ హమ్జా అనస్ బిన్ మాలిక్ (ﷺ) కథనం: (ఆయన దైవ ప్రవక్త (ﷺ) యొక్క సేవకులు) దైవ ప్రవక్త (ﷺ) ఇలా ప్రభోదించారు: “మీలో ఎవరూ మోమిన్ కాజాలరు, తన కోసం ఇష్టపడేదే తన సోదరుని కోసం కూడ ఇష్టపడ్డనంతవరకూ (నిజమైన) విశ్వాసి కాజాలరు”.

---

**పుస్తక సూచనలు**

**సహీహ్ బుఖారీ-13, సహీహ్ ముస్లిం-45.**
తెలుగు రియాజుస్సాలిహీన్ 1- పేజి 293, హ185.
(సహీహ్ బుఖారీ , సహీహ్ ముస్లిం - విశ్వాస ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. 'ఈమాన్' పెరుగుతూవుంటుంది. అది 'అహలుస్సున్నతి వల్ జమాఅత్' యొక్క విశ్వాసం.
2. 'మోమినీన్' (విశ్వాసుల) పట్ల మంచి ప్రేమతో వుండాలని ప్రోత్సాహించడం జరిగింది. ఈ మాటకు ఆధారం: 'తన కోసం ఇష్టపడేదే తన సోదరుని కోసం కూడ ఇష్టపడ్డనంతవరకూ (నిజమైన) విశ్వాసి కాజాలరు'.
3. ముస్లింల కొరకు అభిలషించే వాటిల్లో ఒకటి ఏమిటంటే వారి పట్ల మంచి ప్రేమతో వుండుట.
4. ముస్లింలతో మంచి ప్రేమతో మెలగటం తప్పనిసరి. ఈ మాటకై ఆధారం: **"మీరు మోమిన్ కాజాలరు."**
5. తన ముస్లిం సోదరుని పట్ల చెడుగా ఆలోచించటం నిషిద్ధం **'హరాం'**.
6. మోమిన్‌ల పరస్పర బంధం ఒక ప్రాణం లాంటిది.
7. త్యాగం **'ముస్తహబ్'** మెచ్చుకోదగినది. ఈ మాటకై ఆధారం: **'తన కోసం ఇష్టపడేదే తన సోదరుని కోసం కూడా ఇష్టపడ్డనంతవరకూ (నిజమైన)విశ్వాసి కాజాలరు.'**
8. తనకు నచ్చని చెడు విషయాలు తన సోదరునికై కూడ నచ్చకూడదు ఇదీ 'ఈమాన్' లోనిదే.
9. ప్రజల నుండి ఒంటరిగా వుండేదానికి ఇష్టపడటం ధర్మపరంగాను, ప్రపంచ పరంగాను నీచమైనది.
10. తన సాటి సోదరుడితో ప్రేమ, తను దేనినైతే ప్రేమిస్తాడో దాన్ని తన సాటి సోదరునికై ప్రేమించడం. ఇది కీడుకు, అక్కస్సుకు, మోసానికి వైద్యం.
11. ముస్లిం సోదరులకై వారి హృదయాలు మెత్తపడే రీతిని ఉపయోగించాలి. వారి పై తన సానుభూతిని పరిచివేయాలి. ఈ మాటకై ఆధారం: 'అతని సోదరుడు'.

## హదీసు ఉల్లేఖులు

### హజ్రత్ అబూ హమ్జా అనస్ బిన్ మాలిక్ (రజి) :

పేరు అనస్ బిన్ మాలిక్ బిన్ నజర్ బిన్ జమ్ జమ్ అల్ అన్సారి, అల్ ఖజ్రజి, నజ్జారి. వీరి సంబంధము 'బను అదీ బిన్ నజ్జార్'తో వుంది కనుక వీరు నజ్జారిగా పిలవబడ్డారు. ప్రవక్త (ﷺ) యొక్క సేవకుడు. వీరు తనకు తాను ఇదే స్థాయితో సంబోధించుకునేవారు. ప్రవక్త (ﷺ) వారు వీరిని అమితంగా ప్రేమించేవారు. వారి యొక్క పొడవైన నీలాలు/ వెంట్రుకలు తడుముతూ పరిహాసముగా ఓ దుకాణము వాడా! అని అనేవారు. వీరికి ప్రవక్త (ﷺ) 'అబూ హమ్జా' అనే 'కున్నియత్' ఎందుకు పెట్టారంటే 'హమ్జా' అనే కూరగాయని తినేవారు కాదు. 'బదర్'లో ప్రవక్త (ﷺ) వెంట వున్నారు. వీరికోసం ప్రవక్త (ﷺ) వారు దుఆ చేసారు: **" ఓ అల్లాహ్ ఇతని ధనములో, సంతానములో, వయస్సులో సంవృద్ధి ప్రసాదించు"** అని. ఈ దుఆ యొక్క సంవృద్ధి కారణంగా వీరి తోట ఏడాదిలో రెండు సార్లు పంటకు వచ్చేది. సంతానములో సంవృద్ధి ఎలా పెరిగిందంటే వీరు చనిపోయినప్పుడు వీరి కుమారులు, మరియు కుమారుల యొక్క కుమారులు దాదాపు 120 మంది వున్నారు. స్వతహాగా వీరికి 80మంది కుమారులున్ను, ఇద్దరు కుమార్తెలున్ను వున్నారు. హి.శ 90 లేదా 91 లేదా 92వ సంవత్సరములో మరణించారు. కొందరు పేరుకున్న ప్రకారం వారి వయస్సు 163, లేదా 110, లేదా 107, లేదా 103 సంవత్సరములు. హదీసు గ్రంథాల్లో ఆయనతో 2286 ఉల్లేఖనాలు వున్నాయి.

(రి.సా. ఉర్దు-1, పేజి:38)